క్లుప్తంగా

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



గీసుకొండ : మండలంలోని పోతరాజుపల్లికి చెందిన ఊగ రాణికి ఆమె పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఐ బాబూలాల్ సోమవారం అప్పగించారు. రాణి రెండు నెలల క్రితం సెల్‌ఫోన్ పోగొట్టుకుంది. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో సీఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించి ఫోన్‌ను పోలీసులు గుర్తించారు. దాన్ని స్వాధీనం చేసుకుని బాధితురాలికి అప్పగించారు.

కమిటీ ఎన్నిక



నర్సంపేట : తెలంగాణ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్, క్లీనర్స్ యూనియన్ డివిజన్ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గోనె యువరాజు, పాలడుగుల రమేష్, అధ్యక్షుడిగా నాలం రాజు, ఉపాధ్యక్షులుగా బొల్లెపల్లి నగేష్, లక్క రాజు, పెంతల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా వనపర్తి భిక్షపతి, సహాయ కార్యదర్శులుగా నిమ్మన బోయిన ప్రభాకర్, ఎల్లబోయిన రమేష్, మామిండ్ల రాజు, కోశాధికారిగా ఎర్ర నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా పాశం మల్లికార్జున్, గట్టికొప్పుల రంజిత్, కొత్త హరిబాబు, కొయ్యల రాజు ఎన్నికయ్యారు.

చెన్నారావుపేటలో..



చెన్నారావుపేట : మండలంలోని ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్ల, క్లీనర్ల సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్క రాజు, డివిజన్ కార్యవర్గ సభ్యులుగా పాశం మల్లిఖార్జున్, సభ్యులుగా భాగవత రమేష్, టీకుల స్వామి, రఘు, అనిల్‌కుమార్, సునీల్, స్వామి ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికైన రాజును సన్మానించారు.

కంఠమహేశ్వరస్వామి, ఎల్లమ్మ..

పర్వతగిరి : మండల కేంద్రంలోని కంఠమహేశ్వరస్వామి, ఎల్లమ్మ, మైసమ్మ ఉత్సవ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పుల్లూరి సారయ్యగౌడ్, రంగు జనార్దన్, అధ్యక్షుడిగా తీగల వీరస్వామి, ఉపాధ్యక్షులుగా రంగు కుమారస్వామి, దొనికెన దయాకర్, రంగు కుమార్, ప్రధాన కార్యదర్శులుగా చీకటి యాకయ్య, చిర్ర గణేష్, సభ్యులుగా ముంజ శ్రావణ్, పంజాల మహేశ్, పుల్లూరి పరమేశ్, మడ్డి రాజు, మడ్డి నాగరాజు, రంగు అఖిల్, చీకటి రాజేష్, బందారపు రంజిత్, పుల్లూరి దిలీప్, చిర్ర శేఖర్, బత్తిని రాజు ఎన్నికయ్యారు.

సంఘమేశ్వరాలయ..



సంగెం : మండల కేంద్రంలోని సంఘమేశ్వరాలయ ఉత్సవ కమిటీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కార్యవర్గాన్ని గౌరవ అధ్యక్షుడు, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య ప్రకటించారు. అధ్యక్షుడుగా కందకట్ల నరహరి, ప్రధాన కార్యదర్శిగా అగపాటి రాజు, ఉపాధ్యక్షులుగా మునుకుంట్ల కోటేశ్వర్, కక్కెర్ల శరత్, మునుకుంట్ల చంద్రశేఖర్, ఉండీల మల్లికార్జున్, గుండేటి ఎల్లయ్య, మెట్టుపల్లి భాస్కర్, అగపాటి రాజ్‌కుమార్, కోశాధికారిగా మునుకుంట్ల మోహన్, గుండేటి లవ్‌కుమార్, అగపాటి రామకృష్ణ, మెట్టుపల్లి కొమురయ్య, ఆర్గనైజర్లుగా నీరటి కుమార్, మేదరి స్వాగత్, తాటికొండ శ్రావణ్ ఎన్నికైనట్టు తెలిపారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పొదుపు సంఘం కార్యవర్గం..



సుధాకర్



సాయిలు

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని శ్రమశక్తి పురుషుల పొదుపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూత్రపు సుధాకర్, ఉపాధ్యక్షుడిగా దొంతి సాయిలు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంఘ అభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

'అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు'

దామెర : అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కొంక అశోక్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియా వేదికగా ఎవరైనా అసత్య ప్రచారాలు వాట్సాప్ గ్రూపుల్లో ఫార్వర్డ్ చేయొద్దన్నారు. అలా ఎవరైనా చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అసత్య ప్రచారాలు నమ్మవద్దని ప్రజలను కోరారు.

ప్రణాళికతో లక్ష్యసాధన ఖాయం

నల్లబెల్లి : ప్రణాళికతో చదివితే లక్ష్యసాధన ఖాయమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎర్రా విజయ్‌కుమార్ తెలిపారు. తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయ (కేజీబీవీ)లో టెన్త్, ఇంటర్ విద్యార్థినులకు సోమవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో విజయ్‌కుమార్ మాట్లాడారు. పరీక్షల పట్ల భయాన్ని వీడాలని సూచించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను అధ్యయనం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని చెప్పారు. అనంతరం విద్యార్థినులకు పరీక్ష సామగ్రి అందజేశారు. తొలుత రాజీవ్ బాలస్వాస్థ్య కార్యక్రమ (ఆర్‌బీఎస్‌కే) ఆధ్వర్యంలో డాక్టర్ స్వర్ణలత పర్యవేక్షణలో కళాశాల విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణలత మాట్లాడారు. విద్యార్థినులు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. మొత్తం 78 మందికి పరీక్షలు నిర్వహించగా 8 మంది విద్యార్థినులు రక్తహీనతతో బాధపడుతున్నట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తామని తెలిపారు. కార్యక్రమాల్లో ఎస్ఓ సునీత, దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఏఎన్ఎంలు జులేఖ, జ్యోతి పాల్గొన్నారు.



నల్లబెల్లి : విద్యార్థినులతో విజయ్‌కుమార్



చెన్నారావుపేట : పాపయ్యపేటలో..

పాపయ్యపేటలో..

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థి మొగ్రి సంతోశ్ పరీక్ష సామగ్రి అందజేసి మాట్లాడారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రభాకర్, ఎస్ఎంసీ చైర్మన్ జాటోతు యాకూబ్, పూర్వవిద్యార్థులు కొత్తపల్లి కృష్ణ, బండి రాజు, ఉపాధ్యాయులు ప్రతాప్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బాలలకు పోలియో చుక్కలు తప్పనిసరి



దుగ్గొండి : సమీక్షిస్తున్న ఎంపీపీ కోమల



చెన్నారావుపేట : మాట్లాడుతున్న డాక్టర్ సరోజ

దుగ్గొండి : ఐదేళ్లలోపు బాలలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ కాట్ల కోమల కోరారు. పోలియో చుక్కల కార్యక్రమంపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. మార్చి 3న గ్రామాల్లో పోలియో చుక్కలు వేసేలా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి కిరణ్ రాజ్, డిప్యూటీ తహసీల్దార్ ఉషారాణి, ఎంపీటీసీ మోర్తాల రాజు, ఎంఈఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం

చెన్నారావుపేట : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గోవింద్‌రావు అధ్యక్షతన మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సరోజ మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఐదేళ్లలోపు చిన్నారులు 2123 మంది ఉన్నారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎంఈఓ రత్నమాల, ఎంపీఓ శ్రీధర్‌రాజు, కార్యాలయ సూపరింటెండెంట్ దయాకర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

దుగ్గొండి : విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ మండలంలోని రేకంపల్లి గ్రామంలోని లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్‌లో సందడి నెలకొంది. ఆ స్కూల్‌లో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులను తలపించేలా తరగతులు బోధించి ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయుడిగా గట్టికొప్పుల శ్రీలక్ష్మిప్రసాద్, ఉపాధ్యాయులుగా స్నేహ, రక్షిత్, శరత్, వైష్ణవి, సుశాంత్, సేహ, కౌశిక్, సిద్ధు, సుశాంత్, యశ్వంత్ వ్యవహరించి అలరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా తరగతులు బోధించిన విద్యార్థులను హెచ్ఎం గట్టికొప్పుల విజేందర్ అభినందించారు. ఉపాధ్యాయ వృత్తిపై విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్యవంతం చేసేలా కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధిక, జీవన్, కొంరయ్య, సుధాకర్, ప్రవళిక, శ్రావణి పాల్గొన్నారు.



విద్యార్థులతో ఉపాధ్యాయులు

'సంకల్ప యాత్ర'ను విజయవంతం చేయాలి



గీసుకొండ : నాయకులు, కార్యకర్తలు



వర్ధన్నపేట : మాట్లాడుతున్న కుమారస్వామి

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్

గీసుకొండ : ఈనెల 29న చలివాగు నుంచి పరకాల వరకు తలపెట్టిన బీజేపీ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాధారపు శివకుమార్ కోరారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 16వ డివిజన్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో 15, 16, 17 డివిజన్ల ముఖ్యనాయకులతో సోమవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. తద్వారా పార్టీని మరింత బలోపేతం చేయడానికి, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ కమిటీల అధ్యక్షులు బిల్లా రమేష్, గోదాసి అశ్వినికుమార్, ఈదిగాని నవీన్‌కుమార్, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్, నాయకులు ఆరె కుమార్, కైరిక రవికుమార్, సంకరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందలో..

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా విజయ సంకల్ప యాత్ర చేపట్టినట్టు తెలిపారు. ఈనెల 29న యాత్ర మండలానికి చేరుకుంటుందని చెప్పారు. విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు నాంపెల్లి యాకయ్య, నల్ల భిక్షపతి, తాళ్లపెల్లి కృష్ణమూర్తి, న్యాలం సాయిలు, కత్ర సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి సహకరించండి

చెన్నారావుపేట : శ్రమశక్తి పురుషుల సంఘం అభివృద్ధికి సభ్యులు సహకరించాలని భారతీయ పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార పరిమితి సమితి అధ్యక్షుడు నూనె కుమారస్వామి కోరారు. మండల కేంద్రంలో అధ్యక్షుడు ముత్యం సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన శ్రమశక్తి పురుషుల సంఘం 24వ వార్షిక మహాసభకు కుమారస్వామి హాజరై మాట్లాడారు. 24 ఏళ్ల క్రితం 175 మందితో ప్రారంభించిన సంఘం 634 మందికి చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సభ్యులు అప్పును సకాలంలో తిరిగి చెల్లించాలని సూచించారు. అనంతరం పదవి విరమణ పొందిన ముత్యం సాంబయ్య, శ్రీరామోజు ఉపేంద్రచారిలను సన్మానించారు. మహాసభలో ఉపాధ్యక్షుడు దొంతి సాయిలు, పాలకవర్గ సభ్యులు ఉపేంద్రచారి, ఎద్ల రమేష్, దొనికెల వీరయ్య, పులి రమేష్, సూత్రపు సుధాకర్, జెట్టబోయిన వీరభద్రయ్య, సూర రంజిత్, శంకేసి రంజిత్‌కుమార్, మెంతుల రమేష్, తౌటి రవి, ఘణకుడు బొనగాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న కుమారస్వామి

కాంగ్రెస్ కార్యకర్తకు నివాళి

చెన్నారావుపేట : మండలంలోని కందిగడ్డ గ్రామ శివారులోని జౌసులతండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త సహదేవుడి మోహన్ సోమవారం గుండెపోటుతో మృతి చెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, నాయకులు మంద యాకయ్య, నన్నెబోయిన రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, భద్రునాయక్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన తాటిపర్తి సంపత్‌రావు అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా ఆయన మృతదేహానికి ఏపీజే అబ్దుల్ కలాం దివ్యాంగుల పరపతి సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.6 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు రాములు, ప్రభాకర్, జగ్గయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న రాములు, నాయకులు

క్యాన్సర్ సోకిందనే అనుమానంతో ఆత్మహత్య

నల్లబెల్లి: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని అర్వయ్యపల్లి శివారు బిల్‌నాయక్ తండాకు చెందిన ఓ వ్యక్తి తనకు కేన్సర్ వ్యాధి ఉందేమోనని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై నగేష్ ఆదివారం వెల్లడించిన వివరాల ప్రకారం.. బిల్‌నాయక్ తండాకు చెందిన మాలోత్ శివరాం(58) భార్య రాజమ్మ గత నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఒంటరిగా ఇంట్లో ఉండే శివరాం మద్యానికి బానిసయ్యాడు. దీంతో ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. గొంతు దగ్గర చిన్న గడ్డ ఉండడంతో కేన్సర్ వైద్య పరీక్షలు చేయించాలని వైద్యులు సూచించారు. దీంతో మనస్తాపానికి గురైన శివరాం ఆదివారం సాయంత్రం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనంలో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమార్తె బానోత్ ప్రేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి



ఖానాపురం : మండలంలోని కొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ బోడ యాకూబ్ (55) అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన 1995లో గ్రామానికి తొలి సర్పంచ్‌గా సేవలు అందించారు. యాకూబ్ మృతదేహానికి పలు పార్టీల నాయకులు నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

శివాలయ నిర్మాణంతో పూర్వవైభవం

దామెర : కాకతీయుల కాలం నాటి శివాలయాన్ని పునర్నిర్మించడంతో గ్రామంలో పూర్వవైభవం సంతరించుకుంటుందని భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకుడు శేషు అన్నారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న శివాలయ నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శివాలయం పునఃప్రతిష్ఠాపనలో భాగంగా ఈనెల 29వ తేదీన అంకురార్పణ, మార్చి1న యాగారంభం, జలాధివాసం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా 3న (ఆదివారం) ఉదయం 9.45 గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహాకుంభాభిషేకం కార్యక్రమాలను గన్నవరం శ్రీభువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతిస్వామి వేద మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయనతో పాటు ప్రముఖ న్యాయవాది ముద్దసాని సహోదర్‌రెడ్డి, శివం ట్రస్టు చైర్మన్ బిల్లా రమణారెడ్డి, సభ్యులు గంగిడి శ్రీధర్‌రెడ్డి, పోల్సాని అనిల్‌రెడ్డి, చందుపట్ల సత్యవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ పోలం కృపాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి, అర్చకులు రాజుశర్మ, సబ్బయ్యశర్మ, గ్రామ పెద్దలు పోల్సాని శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి (బంగ్ల రామన్న) శంకర్, కుమార్, పోచయ్య, భిక్షపతి, నాగేశ్వర్ రావు, రవి, కొమ్మాలు తదితరులు ఉన్నారు.

వైభవంగా సమతా ర్యాలీ

ఆత్మకూరు : మండల కేంద్రంలో సోమవారం వికాసతరంగిణి మండలశాఖ ఆధ్వర్యంలో సమతార్యాలీ వైభవంగా జరిగింది. ఇంటింటి నుంచి బియ్యాన్ని సేకరించి కలశంలో పోశారు. ఈనెల 28వ తేదీన హైదరాబాద్‌లో సమతామూర్తి కేంద్రం వద్ద రామానుజుడికి అభిషేకం చేయనున్నట్లు నిర్వాహకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు ఆరుట్ల మాధవమూర్తి, వికాసతరంగిణి చీఫ్ కోఆర్డినేటర్ టంగిలికారి సత్యనారాయణ, నాగబండి శివప్రసాద్, పోలు రాజేష్‌కుమార్, వంగాల బుచ్చిరెడ్డి, పరికిరాల వాసు, కొండబత్తుల వేణుగోపాల్, గుండెబోయిన కుమార్, రఘుపతిరెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, పుష్పక్క, మంజుల, రూప, రేణుక, కవిత, ఊర్మిళ పాల్గొన్నారు.

అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

ఆత్మకూరు : బీఆర్ఎస్ నాయకులపై బనాయించిన అక్రమ కేసులు, థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యలు తీసుకొని, కేసులను ఎత్తివేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ మండల కేంద్రంలో బుధవారం ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. హనుమకొండలోని ఆయన నివాసగృహంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అకారణంగా చిత్రహింసలకు గురిచేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించిన పోలీసులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు ఈ ధర్నాలో పాల్గొననున్నట్లు తెలిపారు. ధర్నాలో బీఆర్ఎస్ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్ రెడ్‌క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, సంగెం జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, దామెర వైస్‌ఎంపీపీ జాకీర్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

'లీడ్' సేవలు అభినందనీయం

- పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవి రామయ్య

నర్సంపేట : లీడ్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవి రామయ్య అన్నారు. గ్రంథాలయాలు ఏర్పాటు చేసి పేదలకు అక్షర జ్ఞానాన్ని అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో నడుస్తున్న లీడ్ గ్రంథాలయాన్ని ప్రముఖ సామాజికవేత్త, అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీనివాసరావుతో కలిసి రామయ్య–జానమ్మ దంపతులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడారు. కడుపు నింపే వంటల గది కన్నా జ్ఞానాన్ని అందించే పుస్తకాల గది అంటేనే తనకు ఇష్టమన్నారు. మానవ జీవితంలో విద్యాలయం, గ్రంథాలయం, ఆలయం విశిష్ట పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్–సంధ్యారాణి దంపతుల జీవితం ఆదర్శప్రాయమని కొనియాడారు. సామాజికవేత్త శ్రీనివాసరావు మాట్లాడుతూ లీడ్ గ్రంథాలయాలకు ప్రభుత్వం సహకరించి ప్రోత్సహించాలని చెప్పారు. అనంతరం లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవికుమార్ మాట్లాడారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. రామయ్య దంపతులను, శ్రీనివాసరావును రవికుమార్ దంపతులు సన్మానించారు. కార్యక్రమంలో వనప్రేమి గోశా రామస్వామి, సంపత్, ప్రకాశ్, పూర్ణిమ, రవికృష్ణ పాల్గొన్నారు.



శ్రీనివాసరావును సన్మానిస్తున్న రవికుమార్

పట్టణ అభివృద్ధిలో కౌన్సిలర్లు కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : పట్టణ అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కీలకమని స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆ పార్టీ కౌన్సిలర్లతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో పట్టణాభివృద్ధి కోసం భారీగా నిధులు మంజూరు చేయించగా పనులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కౌన్సిలర్లు అధికారులతో సమన్వయం చేసుకుని వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న పనులు జరిగేలా చొరవ చూపాలని సూచించారు. లేనిపక్షంలో నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. కౌన్సిలర్లు నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. తద్వారా పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడారు. పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు పాటుపడతామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, గందె సునీత రఘునాథ్, రుద్ర మల్లీశ్వరి ఓంప్రకాశ్, వేల్పుగొండ పద్మ రాజు, దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమౌళి, ఇందిర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

పర్వతగిరి : రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీఓ శంకర్ స్పష్టం చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని చెడిపోయిన బోర్‌బావులు, మోటార్లకు మరమ్మతు చేయించాలని చెప్పారు. అలాగే పైపులైన్ల, గేట్‌వాల్వ్‌ల లీకేజీల సమస్యలనూ సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. జాబ్ కార్డు కలిగిన ప్రతీఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని, పల్లెల్లో పనులు చేపట్టాలని, పని ప్రదేశాల్లో మౌలిక వసతుల కొరత లేకుండా ఏర్పాట్లు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. విధి నిర్వహణలో సమర్థవంతంగా పని చేస్తేనే గుర్తింపు లభిస్తుందని చెప్పారు. సమావేశంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్

మెనూ అమలులో నిర్లక్ష్యం చేయొద్దు



మాట్లాడుతున్న ఎంపీటీసీ లింగమ్మ

ఖానాపురం : మెనూ అమలులో నిర్లక్ష్యం చేయొద్దని నిర్వాహకులను ఎంపీటీసీ బిక్కి లింగమ్మ కోరారు. మండలంలోని బుధరావుపేటలోని మోడల్ స్కూల్‌ను సోమవారం ఆమె తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం, హాస్టల్, స్కూల్ పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలపై అధ్యయనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. మధ్యాహ్న భోజనం బాగా లేదని, మెనూ ప్రకారం అందించడం లేదని, తాగునీటి, వేడినీళ్ల, ఇతర పలు సమస్యలను ఎదుర్కొంటున్నట్లు విద్యార్థినులు చెప్పారని తెలిపారు. హాస్టల్‌లో పేరుకుపోయిన సమస్యలను ఎమ్మెల్యే మాధవరెడ్డి ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, ఎల్లాగౌడ్, ప్రమీల, మొలకల మురహరి, సులేమాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వివాదంపై డీఎల్పీఓ విచారణ

దుగ్గొండి : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌పై గ్రామానికి చెందిన శ్రవణ్ ఇచ్చిన ఫిర్యాదుపై డీఎల్పీఓ పవన్ సోమవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో శ్రవణ్, రాజేంద్రప్రసాద్ ఇచ్చిన వాంగ్మూలాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా డీఎల్పీఓ మాట్లాడారు. శ్రవణ్ ఇంటి స్థలం విషయంలో జరిగిన వివాదంపై అందిన ఫిర్యాదుపై విచారణ చేసినట్టు తెలిపారు. ఇద్దరి వివరణలను రికార్డు చేశామన్నారు. జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇస్తామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎల్పీఓ పవన్

రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి..

తొర్రూరు: ప్రతి వ్యక్తి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని సీఐ సంజీవ కోరారు. సోమవారం డివిజన్ కేంద్రంలో మేమున్నాం స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి వెంకన్న, ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, ఎస్సై జగదీష్, వైద్యుడు రాజేందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.